# పిల్లల భవిష్యత్తుకు పల్స్ పోలియో తప్పనిసరి





తెలంగాణ స్టేట్, బ్యూరో దొమ్మాటి శివకుమార్ (శుభోదయం న్యూస్):

చిన్నపిల్లలకు పల్స్ పోలియో డ్రాప్స్ వేయటం వల్ల అంగవైకల్యం రాకుండా కాపాడవచ్చుని, ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ లాస్ట్ బస్ స్టాప్ దగ్గర ఉన్న అంగన్వాడి కేంద్రంలో, వివిధ బస్తీలలో పల్స్ పోలియో కార్యక్రమంలో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పాల్గొని చిన్నారులకు పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ... ప్రతి చిన్నారికి పోలియో డ్రాప్స్ వేయించడం ద్వారా భవిష్యత్తు తరాల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అని పేర్కొన్నారు. తల్లిదండ్రులు స్థానిక ప్రజలు అందరూ ఐదు సంవత్సరాల లోపు ఉన్న తమ పిల్లలకు తప్పక పోలియో చుక్కలు వేయించాలంటూ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విభాగ డా: అధికారులు డాక్టర్ దీప్తి, అంగన్వాడి టీచర్ పద్మ, స్వప్న, సిబ్బంది, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మైపాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, బుర్రి యాదగిరి, మధుగౌడ్, విజయ్, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు...

# పార్టీ కార్యకర్తల అభిప్రాయం వరకే జిల్లా అధ్యక్షులు ఎన్నిక





**టిపిసిసి పరిశీలకులు, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్**

తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్):

కార్యకర్తల ఆలోచనల మేరకే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఎంపిక కోసం, గతంలో ఎన్నడూ లేని విధంగా పరిశీలకులను మీ వద్దకే పంపించి, మీ అభిప్రాయాలను సేకరించి, మీ అభిప్రాయాలకు అనుగుణంగా జిల్లా అధ్యక్షులను ఎంపిక చేస్తున్నామని, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ తెలిపారు. మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ప్రస్తుత జిల్లా అధ్యక్షులు దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన ఆదివారం మహబూబ్ నగర్ లోని ఇందిరా గాంధీ హాల్ లో నిర్వహించారు. ఈ సమావేశానికి ఏఐసీసీ పరిశీలకులు నారాయణస్వామి, టిపిసిసి పరిశీలకులుగా కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, ఉజ్మ షకీర్ హాజరయ్యారు. ఈ సమావేశంలో మహబూబ్ నగర్, జడ్చర్ల ఎమ్మెల్యేలు యన్నం శ్రీనివాసరెడ్డి, అనిరుద్ రెడ్డి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మహబూబ్ నగర్ జిల్లా ప్రజలు ఎంతో సహకరించారని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈజిల్లా బిడ్డేనని, మీ అందరి ఆశీర్వాదంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే పట్టుగొమ్ములని , మీ అందరికీ నచ్చిన వ్యక్తి జిల్లా అధ్యక్షుడిగా వస్తాడని పేర్కొన్నారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ప్రతిపక్ష నేత, ఏఐసీసీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ, నిరంతరం కార్యకర్తల కోసమే ఆలోచిస్తారని తెలిపారు.

# రానున్న స్థానిక ఎలక్షన్లో బిజెపి అభ్యర్థులు అధిక మెజార్టీతో సత్తా చాటేలా కార్యకర్తలు పని చేయాలి

మంగపేట,మండల రిపోర్టర్- తులసి (శుభోదయం న్యూస్):



ఆదివారం రోజున భారతీయ జనతా పార్టీ మంగపేట మండల అధ్యక్షులు రావుల జానకిరావు ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా బీజేపీ జిల్లా, మండల నాయకులు వివిధ గ్రామాల బూత్ కమిటీ అధ్యక్షులను కలసి ఈ సందర్భంగా జానకి రావు మాట్లాడుతూ. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మంగపేట మండల భారతీయ జనతా పార్టీ జెడ్పిటిసి,అభ్యర్థి గెలవాలంటే ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని ఆయన అన్నారు. ప్రతి బూత్ అధ్యక్షుడు తమ కమిటీ సభ్యులతో మరియుగ్రామంలో ప్రజలతో కలసి పని చేసి, కేంద్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు అమలు చేస్తున్న కిషాన్ యోజన పథకం ద్వారా 6000 రూపాయలు, కరోనా కాలము నుండి ఇప్పటివరకు ఉచిత రేషన్ బియ్యం సరఫరా, ఉజ్వల యోజన పథకం ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్లు, స్వచ్ఛభారత్ మరుగుదొడ్ల నిర్మాణం,15 ఫైనాన్స్ నిధుల ద్వారా వీధి దీపాలు సిసి రోడ్ల నిర్మాణం, గిరిజన యూనివర్సిటీ, గిరి వికాస్ పథకం గిరిజనులకు బోర్ వెల్స్ నిర్మాణం మరియు గత ప్రభుత్వం బి ఆర్ఎస్ మరియు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క ఆరు గ్యారంటీలు 420 హామీల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం చాలా అభివృద్ధి దిశగా వెళ్తోందని, ఆయన చెప్పారు. ఈ అభివృద్ధిని ప్రజలకు తెలియజేసి బీజేపీ గెలుపు కోసం అందరూ కలిసికట్టుగా పని చేసి భారతీయ జనతా పార్టీ జెడ్పిటిసి అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని రావుల జానకి రావు దిశ నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు పొదెం రవీందర్, మండల ప్రధాన కార్యదర్శులు, బొల్లి కొండ సాంబయ్య, బడే జగన్, బీజేవైఎం మండల అధ్యక్షులు మూతి రవి పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై అగ్రకులాల కుట్ర! 42% కోటా పరిరక్షణకు ఏకం కావాలి

గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్(శుభోదయం న్యూస్):



తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల పెంపును అడ్డుకునేందుకు అగ్రకులాల కుట్ర జరుగుతుందని భీమ్ ఆర్మీ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఇన్చార్జ్ మాచర్ల ప్రకాష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ, రాష్ట్ర జనాభాలో దాదాపు 60% ఉన్న బీసీలకు సామాజిక న్యాయం అందించేందుకు ఉద్దేశించిన 42 శాతం రిజర్వేషన్ల సాధనను అడ్డుకోవడం పచ్చి దుర్మార్గం అని ధ్వజమెత్తారు.42% బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే విధించడం వెనుక ఓర్వలేని కొంతమంది కుట్ర దారులు ఉన్నారని, ఇది బీసీల అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నమని మాచర్ల ప్రకాష్ ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో అగ్రకులాల కోసం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు తెచ్చినప్పుడు ఏ ఒక్కరూ వ్యతిరేకించలేదని గుర్తుచేశారు. బీసీలలోని పేదలకు మేలు చేసే రిజర్వేషన్లను అడ్డుకోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.తెలంగాణ ఉద్యమంతో సహా ఎన్నో పోరాటాల్లో ముందున్న బీసీలు నేడు తమ హక్కుల కోసం మళ్లీ ఉద్యమించాల్సిన దయనీయ పరిస్థితి ఏర్పడిందని వాపోయారు.రిజర్వేషన్లను అడ్డుకునే ఈ కుట్రను ప్రతి ఒక్క బీసీ నాయకుడు ముక్తకంఠంతో ఖండించాలి అని మాచర్ల ప్రకాష్ గారు పిలుపునిచ్చారు. బీసీ ప్రజలంతా వెంటనే చైతన్యమై, రిజర్వేషన్ల సాధన కోసం సమిష్టిగా, ఉక్కు సంకల్పంతో ఐక్య పోరాటాలు చేయాలి. అవసరమైతే బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు తమ పదవులకు రాజీనామాలు చేసి, బీసీ ఉద్యమాన్ని మిన్నంటేలా ఉధృతం చేయాలి.ఇది కేవలం రిజర్వేషన్ల సమస్య కాదు, ఇది బీసీల ఆత్మగౌరవం, మనుగడకు సంబంధించిన పోరాటం!

## నిఖా వేడుకలకు హాజరైన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు

గద్వాల్, జిల్లా ప్రతినిధి -రమేష్(శుభోదయం న్యూస్):



ఆదివారం గద్వాల పట్టణంలోని ప్యారడైస్ ఫంక్షన్ హాల్ లో మరియు ధరూర్ మండలం గార్లపాడు మరియు కోతులగిద్ద గ్రామంలో జరిగిన నిఖా వేడుకలకు హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు...వీరి వెంట,జి.రాఘవేంద్ర రెడ్డి,మోనేష్,వెంకటేష్ నాయుడు,జాంపల్లి భరత్ సింహారెడ్డి,వెంకటేష్ యాదవ్,ప్రహ్లాద్, గంగాధర్,గొనుపాడు రాము,నరసింహులు మరియు తదితరులు ఉన్నారు..

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాలి ప్రసాద్

సంగెం, ఐత కుమార్(శుభోదయం న్యూస్):



పరకాల నియోజకవర్గ సంగెం మండలం కొత్తగూడెం గ్రామానికిచెందిన మాజీ సర్పంచ్ వాసం రజిత సాంబయ్య కూతురు శ్రీజ వినయ్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి కానుక అందజేసి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎంఎల్ఏ డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు ఈ కార్యక్రమంలో బిజెపి సంగెం మండల పార్టీ అధ్యక్షులు దామెరుప్పుల చంద్రమౌళి,జిల్లా కౌన్సిల్ నెంబర్ బుట్టి కుమార్ స్వామి, అన్నమనేని సంతోష్ రావు, ఎండి రహమతుల్లా,మండల ప్రధాన కార్యదర్శి ఫైండ్ల శ్యామ్, రమేష్ యాదవ్, రంగరాజు కృష్ణ, జక్క చేరాలు, నరసింహ చారి, నేల రమేష్, లేదేళ్ల రమణ, పోషాల కిషోర్, అనిల్, దాసరి నరేష్, ఎల్లగౌడ్, బుక్య మల్లేష్, రమేష్,సాయి కృష్ణ, బోనాల గోపాల్ రాజు, మురళి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై లారీ బోల్తా

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అనిల్(శుభోదయం న్యూస్):



ఆందోల్ మండలం డాకుర్ గ్రామ శివారులోని జాతీయ రహదారి 161వ దగ్గర సంగారెడ్డి నుంచి నాందేడ్ వైపు వెళ్తున్న అరటి పండ్ల లారీ అదుపుతప్పి బోల్తా పడింది. అదృష్టవశాత్తు ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు, ఈ ప్రమాదంలో డ్రైవర్ కు స్వల్ప గాయాలయ్యాయి, డ్రైవర్ను జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ అంతరాయం కలగకుండా లారీని పక్కకు తీశారు.

# జూదం ఆడే వారిపై మూకుమ్మడి దాడులు నిర్వహించిన పోలీసులు





మెదక్ జిల్లా, ప్రతినిధి బాలా గౌడ్ (శుభోదయం న్యూస్):

జూదం ఆడే వారిపై ముకుమ్మడి దాడులు నిర్వహించిన పోలీసులు పదిమందిలో ముగ్గురు పట్టివేత మిగతావారు పరారీ ఐదు మోటర్ సైకిల్ 8 మొబైల్ ఫోన్లు నగదు రూపాయలు 329,500 స్వాధీనం చేసుకున్న పోలీసులు. నమ్మదగిన సమాచారం మేరకు వెల్దుర్తి మండలం పరిధిలోని దామరంచ అటవీ ప్రాంతం అవుట్స్కర్ట్స్ వద్ద కొందరు వ్యక్తులు హెడ్స్ అండ్ టేల్స్ అనే జూద ఆట ఆడుతున్నారని తెలిసింది. ఈ సమాచారాన్ని ఆధారంగా చేసుకొని, ఎస్ఐ వెల్దుర్తి గారు తమ సిబ్బందితో కలిసి ప్రత్యేక దాడి నిర్వహించారు. దాడి సమయంలో, అక్కడ జూదం ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకుని, సుమారు పది మందికి పైగా వ్యక్తులు అక్కడి నుండి పారిపోయారు.దాడి సమయంలో సంఘటన స్థలాన్ని పరిశీలించగా, జూదంలో ఉపయోగించిన 5 మోటార్ సైకిళు 8 మొబైల్ ఫోన్లు మరియు రూ.3,29,500 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ నగదు వారు ఆటలో ఉపయోగించినదిగా గుర్తించారు. అక్కడి నుండి సేకరించిన ఆధారాలను ఆధారంగా చేసుకొని, జూదం నిర్వహించిన ప్రధాన వ్యక్తులు మరియు పరారీలో ఉన్నవారి వివరాలను సేకరించడానికి దర్యాప్తు కొనసాగుతోంది.జూదం ఆడటం వలన గ్రామీణ ప్రాంతాల్లో చట్టం మరియు శాంతి భద్రతలకు భంగం కలగవచ్చని, ఇటువంటి కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని తూప్రాన్ సీఐ గారు తెలిపారు. ప్రజల సహకారంతో ఇలాంటి అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు పోలీసు శాఖ కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగిస్తుందని పేర్కొన్నారు. ఈ సంఘటనపై సంబంధిత విభాగ చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా నర్సింగి జెడ్పీహెచ్ఎస్ విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం


హైదరాబాద్, (శుభోదయం న్యూస్):

చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీబీఐటీ), గండిపేట్లోని చైతన్య సురక్షా మహిళల భద్రత మరియు సాధికారత క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికా దినోత్సవం 2025ను అక్టోబర్ 11, 2025న నర్సింగి జిల్లా పరిషత్ హైస్కూల్లో అవగాహన కార్యక్రమంగా నిర్వహించారు." ది గర్ల్ ఐ అమ్ , ది చేంజ్ ఐ లీడ్ : గర్ల్స్ ఆన్ ది ఫ్రాంటియర్ ఆఫ్ క్రైసిస్ " అనే అంతర్జాతీయ థీమ్ను అనుసరించి, ఈ కార్యక్రమం విద్యార్థినులలో ఆత్మపరిశీలన, డిజిటల్ భద్రత, మరియు ప్రపంచ పట్ల సానుభూతి వంటి అంశాలను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. కార్యక్రమం సీబీఐటీ విద్యార్థుల ఉత్సాహభరిత నృత్య ప్రదర్శనతో ఆరంభమైంది. అనంతరం, క్లబ్ సభ్యులు బాలికా దినోత్సవ ప్రాధాన్యతను వివరించి, ఓపెన్ మైక్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో విద్యార్థినులు తమ కలలు, లక్ష్యాలు, మరియు భవిష్యత్తు ఆశయాలను ధైర్యంగా వ్యక్తం చేశారు. నర్తకి నుండి ఐపీఎస్ అధికారిణిగా మారాలని కోరుకున్న వారి ఆలోచనలు వారి ఆత్మవిశ్వాసం మరియు పట్టుదలను ప్రతిబింబించాయి.తరువాత వాలంటీర్లు విద్యార్థినులతో మమేకమై, వారి విద్యా మార్గాలు మరియు వాటిని సాధించడానికి అవసరమైన ప్రాయోగిక చర్యలపై సూచనలు ఇచ్చారు. ఒక ప్రత్యేక సెషన్లో డిజిటల్ భద్రతపై చర్చ సాగింది. ఇందులో సామాజిక మాధ్యమాల బాధ్యతాయుత వినియోగం, ఫోటో మార్ఫింగ్ ప్రమాదాలు, మరియు కృత్రిమ మేధస్సు ఆధారిత చిత్ర దుర్వినియోగం వంటి అంశాలను విద్యార్థులు



తెలుసుకున్నారు. గాజా మరియు ఉక్రెయిన్ వంటి యుద్ధ ప్రభావిత ప్రాంతాల్లో మహిళల పరిస్థితుల గురించి కూడా వారికి అవగాహన కల్పించబడింది, దీని ద్వారా దయ మరియు బాధ్యతాయుతమైన ఆన్లైన్ కమ్యూనికేషన్ ప్రాముఖ్యతను చాటి చెప్పారు. 250 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమం సృజనాత్మకత, అవగాహన మరియు ఆత్మీయతను సమన్వయపరచిన ఒక అందమైన అనుభవంగా నిలిచింది. కార్యక్రమం చివరలో సమన్వయకర్తలు డా. జి. విజయలక్ష్మి మరియు డా. ఆర్. ప్రసన్న రాణి విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడి, అవగాహన మరియు విద్య ద్వారా బాలిక సాధికారత ఎంత ముఖ్యమో వివరించారు.ఈ కార్యక్రమానికి సీబీఐటీ ప్రిన్సిపల్ ప్రొ. సి.వి. నరసింహులు మరియు డైరెక్టర్ (విద్యార్థి వ్యవహారాలు ప్లేస్మెంట్స్) డా. బి. లింగారెడ్డి గారి ప్రోత్సాహం లభించింది. ఈ సందర్భం వాలంటీర్లు మరియు విద్యార్థినుల మనసుల్లో చెరగని ముద్ర వేసింది.ప్రతి బాలికను ప్రోత్సహించి, వినిపించి, విద్యతో ముందుకు నడిపిస్తే ఎ ఆమె సమాజంలో మార్పు, ధైర్యం మరియు దయకు ప్రతీకగా నిలుస్తుందనే సందేశాన్ని ఈ రోజు అందరికి అందించింది.

# పెద్ద కోడప్ గల్ ముదిరాజ్ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక





జుక్కల్, ఆర్ సి ప్రతినిధి - సయ్యద్ అతిక్ (శుభోదయం న్యూస్):

కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని పెద్ద కొడప్గల్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘ భవనంలో పెద్ద కొడప్గల్ గ్రామ ముదిరాజ్ సంఘం సభ్యులు ఆదివారం సమావేశ మై పలు అంశాలపై చర్చించారు అనంతరం గ్రామ నూతన కమిటీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది పెద్ద కొడప్గల్ గ్రామ అధ్యక్షునిగా గొర్రె రాములు, ఉపాధ్యక్షునిగా బొమ్మల నాగరాజు, కారడి సాయిలు ప్రధాన కార్యదర్శిగా,మాడు జ్ఞానేశ్వర్ కోశాధికారిగా, జక్కుల శంకర్ కు, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఎన్నికైన నూతన కమిటీ సభ్యులను శాలువలతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామ నూతన కమిటీ అధ్యక్షులు గొర్రె రాములు మాట్లాడుతూ ముదిరాజుల ఐక్యత కోసం కలిసికట్టుగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ముదిరాజ్ సంఘం బంధువులంతా పార్టీలకతీతంగా ముదిరాజులంతా అన్ని రంగాలలో ముందుకెళ్లాలని అన్నారు అలాగే ప్రధానమైన సమస్య ముదిరాజులను బిసి–డి, గ్రూపు నుంచి బిసి ఎ, లోకి కలిపే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి గ్రూపులో షేర్ చేసే విధంగా మనమందరం ఐక్యంగా పోరాడాలని వారు ముదిరాజ్ బంధువులతో కోరడమైనది గ్రామ అధ్యక్షునిగా తనకు ఎన్నుకున్నందుకు ముదిరాజ్ సంఘం సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు సభ్యులందరికీ కలుపుకొని ముందుకెళ్తామని ముదిరాజ్ సంఘం హక్కుల కోసం పోరాడుతామని తెలిపారు ఈ కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు మాడు మహేష్ మండల ముదిరాజ్ సంఘం నాయకులు గ్రామ కమిటీ సభ్యులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## పథ సంచలన్ కార్యక్రమానికి విచ్చేసిన ఆర్ఎస్ఎస్ కార్యకర్తలకు స్వాగతం పలికిన బిజెపి రామగుండం ఇంచార్జీ కందుల సంధ్యారాణి

గోదావరిఖని టౌన్, రిపోర్టర్- (శుభోదయం న్యూస్):



ఆర్ఎస్ఎస్ 100సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గోదావరిఖని పట్టణంలో ఈరోజు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ( ఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో పథ సంచలన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రామగుండం బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలకు ఉత్సాహభరిత స్వాగత కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్దకు చేరుకున్న ఆర్ఎస్ఎస్ కార్యకర్తలకు కందుల సంధ్యారాణి స్థానిక మహిళలతో కలిసి పూలు జల్లుతూ హృదయపూర్వక స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ భారతదేశ ఆత్మను ప్రతి బింబించే సంస్థ అన్నారు. సేవ, శిస్తు, దేశభక్తి, సాంస్కృతిక గౌరవం అనే విలువలను ప్రతి భారతీయుడి లో నాటే శక్తిగా ఆర్ఎస్ఎస్ నిలిచిందని తెలిపారు. సమాజ సేవ ద్వారా దేశ నిర్మాణం అనేది సంఘం లక్ష్యం అన్నారు. పథ సంచలన్ ద్వారా క్రమశిక్షణ, ఏకతా, దేశప్రేమను ప్రజల్లో చాటడమే ఈ కార్యక్రమం ఉద్దేశ్యం అని,దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందన్నారు. వారు ఈ విలువలను పాటించి ముందుకు సాగితే భారతదేశం మరింత బలమైన హిందూ సంస్కృతి ఆధారిత రాష్ట్రముగా ఎదుగుతుంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు ఊరగొండ అపర్ణ, కోట తిరుమల, జక్కుల పద్మ, దాసరి సుమలత మరియు స్నేహ మిత్ర కిట్టి పార్టీ సభ్యులు మంజుల, మమత, అక్షిత, రజిత, రోజా, పద్మ, జయ, శైలజ, కాంత, విద్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజయ్ షెల్టర్స్ లో పోలియో చుక్కల శిబిరం విజయవంతం

శేర్లింగంపల్లి, నియోజకవర్గం ప్రతినిధి - హేమాప్రియ (శుభోదయం న్యూస్):




మియాపూర్ ప్రాంతంలోని ప్రజయ్ షెల్టర్స్ లో నిర్వహించిన పోలియో చుక్కల కార్యక్రమానికి ప్రజలు విశేషంగా స్పందించారు. ఉదయం నుంచే తల్లిదండ్రులు తమ చిన్నారులను తీసుకుని శిబిర కేంద్రాలకు తరలివచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజయ్ షెల్టర్స్ ప్రెసిడెంట్ దేంచనాల శంకరాచారి పాల్గొని, చిన్నారులకు పోలియో చుక్కలు వేయిస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పిల్లల ఆరోగ్య రక్షణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసర మని ఆయన తెలిపారు. ఆరోగ్య శాఖ అధికారులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది సమన్వయంతో ఈ కార్యక్రమం విజయవంతంగా సాగింది. పోలియో నిర్మూలనలో భాగంగా ప్రతి చిన్నారికి చుక్కలు వేయాలని అధికారులు తల్లిదండ్రులను విజ్ఞప్తి చేశారు.

## పదో వసంతంలోకి సంగారెడ్డి జిల్లా

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి అనిల్(శుభోదయం న్యూస్):




సంగారెడ్డి జిల్లా 2016 అక్టోబర్ 11న ఏర్పాటయింది, నిన్నటితో 9 ఏళ్లు పూర్తి చేసుకున్న జిల్లా నేటినుంచి పదవ వసంతం లోకి అడుగుపెట్టింది. కాగా కొత్త జిల్లా ఏర్పాటైన తర్వాత అభివృద్ధి పనులు జరిగాయని కొందరు.... ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని మరికొందరు అంటున్నారు. గ్రామీణ రోడ్లు దారుణంగా ఉన్నాయని. ప్రభుత్వ భవనాలు,గ్రామీణ భవనాలు, హాస్టల్స్, స్కూల్స్, సరిగా లేవని చెబుతున్నారు.

## రాబర్ట్ కియోసాకి హెచ్చరిక: ఈ ఏడాదే అతిపెద్ద క్రాష్!

ఎక్స్ వేదికగా పెట్టుబడికి సంబంధించిన విషయాలను పేర్కొంటూ ఉండే.. రిచ్ డాడ్ పూర్ డాడ్ రచయిత 'రాబర్ట్ కియోసాకి' మరో ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో.. ఈ ఏడాది అతిపెద్ద క్రాష్ జరుగుతుందని హెచ్చరించారు. ప్రపంచ చరిత్రలో అతిపెద్ద క్రాష్ జరుగుతుందని.. నేను ముందే ఊహించాను. ఆ క్రాష్ ఈ ఏడాది జరుగుతుంది. బేబీ బూమ్ రిటైర్మెంట్లు తుడిచిపెట్టుకుపోబోతున్నాయి. కియోసాకి ప్రకారం.. ఈ ఏడాది స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలను పొందే అవకాశం ఉందని, ఇదే అతిపెద్ద క్రాష్ అని స్పష్టంగా అర్థమవుతోంది. స్టాక్ మార్కెట్లు భారీగా నష్టపోవడానికి టారిఫ్స్ ప్రభావం, ఆర్థిక మాంద్యం, అంతర్జాతీయ అనిశ్చితి మొదలైనవి ప్రధాన కారణాలు. డబ్బు కూడబెట్టొద్దు, నిజమైన ఆస్తులలో పెట్టుబడి పెట్టండని హెచ్చరిస్తూనే ఉన్నాను. చాలా సంవత్సరాలుగా.. నేను సేవర్స్ ఓడిపోయేవారు అని చెబుతూనే ఉన్నాను. చాలా సంవత్సరాలుగా నేను బంగారం, వెండి, బిట్కాయిన్ వంటి వాటిలో పెట్టుబడి పెట్టాలని సూచించాను.వాటి ధరలు ఇప్పుడు ఏ స్థాయిలో ఉన్నాయో అందరికీ తెలుసు. ఇప్పుడు ఎథెరియంలను సేవ్ చేయమని చెబుతున్నాను.

